# కా॥ వరవరరావు తదితర వామపక్ష, దళిత మేధావుల అరెస్టును ఖండించండి

**హైదరాబాద్‌లో** ఆగస్టు 28వ తేదీ ఉదయం విప్లవ రచయితల సంఘంనేత కా॥వరవరరావు ఆయన కుటుంబ సభ్యుల ఇళ్ళలోకి చొరబడి సోదాలు జరిపిన పూణే పోలీసులు కా॥వరవరరావును నిర్బంధంలోకి తీసుకున్నారు. ఆయనతోపాటు నిర్బంధించిన వారిలో వీనస్ గొంజాల్వెజ్, అరుణ్ ఫెరీరా, గౌతమ్ నౌలఖ్, సుధా భరద్వాజ్ మొదలైన వారున్నారు. ఈ ఏడాది జనవరిలో మహారాష్ట్రలోని భీమా–కొరెగావ్ ఘర్షణలకు కుట్రచేశారని, ప్రముఖులను హత్యచేయడానికి పన్నిన పథకాలకు సహకరిస్తున్నారనే నేరారోపణలపై 'యుపా' (చట్టవిరుద్ధ కార్యకలాపాల నిరోధక చట్టం) కింద వీరిపై కేసు బనాయించారు.

కామ్రేడ్ వరవరరావు తదితర వామపక్ష, దళిత మేధావులను అరెస్టు చేయడాన్ని, వారిపై అక్రమంగా కేసు మోపడాన్ని **సిపిఐ(ఎం–ఎల్) తెలంగాణా రాష్ట్ర కార్యదర్శి కా॥ప్రసాదన్న** తీవ్రంగా ఖండించారు. ఇలాంటి తప్పుడు ఆరోపణలతో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు వామపక్ష, దళిత, ప్రజాస్వామికవాదుల హక్కులను హరించివేస్తున్నాయని పేర్కొంటూ, తక్షణమే వీరందరిపై బనాయించిన కేసులను ఎత్తివేయాలని ఆయన డిమాండ్ చేశారు. వీరి అరెస్టులను ఖండిస్తూ వివిధ పార్టీల, ప్రజాసంఘాల ఆధ్వర్యంలో 28-8-18న హైదరాబాద్‌లో జరిగిన నిరసన ధర్నాలో ఆయన పాల్గొని ప్రజాస్వామిక హక్కులపై జరుగుతున్న దాడిని ఖండించారు.

ooooo